## ఫైర్ యాక్సిడెంట్స్‌పై మాక్ డ్రిల్

**మేడ్చల్, సెప్టెంబర్ 24. ప్రభాతవార్త :** అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫైర్ యాక్సిడెంట్స్ పై మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది విద్యార్థులకు మంటలు సంభవించినప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు, అగ్నిప్రమాదాల నివారణ, తక్షణ రక్షణ చర్యలు, భద్రతా పద్ధతులపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా అగ్నిప్రమాదాలపై ప్రాక్టికల్ డెమో నిర్వహించి విద్యార్థులకు అగ్ని నియంత్రణ పద్ధతులను చూపించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ యాదగిరి మాట్లాడుతూ, "ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో భద్రతా చైతన్యాన్ని పెంచుతాయని, అగ్నిప్రమాదం సంభవించినప్పుడు భయ పడకుండా, సకాలంలో తగిన చర్యలు తీసుకోవడం ఎంత ముఖ్యమో ఈ డ్రిల్ ద్వారా విద్యార్థులు నేర్చుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఫైర్ యాక్సిడెంట్స్‌పై మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహిస్తున్న అగ్నిమా పక సిబ్బంది



# రంగారెడ్డి । వికారాబాద్ । మేడ్చల్

# వార్త

## అహ్మద్‌గూడలో కార్డన్ సర్చ్

**కీసర,సెప్టెంబరు24,ప్రభాతవార్త:** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అహ్మద్‌గూడలో బుధవారం కార్డెన్ సర్చ్‌ను పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి పద్మజారాణి మాట్లాడుతూ కార్డెన్ సర్చ్ నిర్వహించడం అంటే మన మధ్య మంచి వారు ఉన్నారా లేక చెడ్డ వారు ఉన్నారా అని తెలుసుకోవడమే అన్నారు. కార్డెన్ సర్చ్‌లో 50 బైకు లు, ఒక కారును స్వాధీనం చేసుకు న్నామన్నారు. స్వాదీనం చేసు కున్న వాహనాల సరైన పత్రాలను పోలీ స్‌స్టేషన్ చూపించి తమ వాహనాలకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఏసిపి వెంకట్‌రెడ్డి, సిఐ ఆంజనేయులు, ఎస్‌లు శ్రీనివాస్, వెంకటేష్, లక్ష్మణ్, నాగరాజు పాల్గొన్నారు.


అహ్మద్‌గూడలో కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు


మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఎఒ రాంమోహన్ మహిళా ఉద్యోగులు

## కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబరాలు

**..పాల్గొన్న మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద బతుకమ్మ వేడుకలు–సంబరాలు ఘనంగ జరిగాయి. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద నాలుగవ రోజున రెవెన్యూ శాఖ మహిళా ఉద్యోగులు బియ్యం బతుకమ్మలను చేసి బతుకమ్మ వేడుకలు–సంబరాల్లో పాల్గొన్నారు. దీనిలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ సాంప్రదాయంలో వివిధ రకాల పూలతో బతుకమ్మలను చేసి ఆటపాటలతో బతుకమ్మ సంబరాలను వారు ఘనంగా జరుపుకున్నారు. జిల్లా తహసీల్దార్ల యూనియన్ వారి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పాల్గొని బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళా అధికారులను, ఉద్యోగులను అభినందించారు. తెలంగాణ సాంప్రదాయాలు, సంస్కృతి స్ఫూరించేలా బతుకమ్మలను అలంకరించి ఆటపాటలతో ఉత్సాహభరితంగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, కలెక్టరేట్ ఎఒ రాంమోహన్, ఎస్‌డిసిఎల్ సూపరిండెంట్ మాలతిలు, మహిళా ఉద్యోగులు, జిల్లాలోని తహసీల్దార్లు పాల్గొన్నారు.

## శామీర్‌పేట సొసైటీని సందర్శించిన తమిళనాడు రాష్ట్ర సహకార సంఘాల సభ్యులు,అధికారుల బృందం

**శామీర్‌పేట, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘంను తమిళనాడు రాష్ట్ర సహకార సంఘాల సభ్యులు, అధికారులు సందర్శించారు. బుధవారం శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘంకు తమిళనాడు రాష్ట్ర సహకార సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, రాష్ట్ర సహకార అధికారులు సందర్శించారు. తెలంగాణలో సహకార సంఘాల పనితీరు విధానంను రైతులకు, సభ్యులకు అందిస్తున్న సేవలను తెలుసుకోవటానికి తమిళనాడు రాష్ట్ర సహకార ప్రతినిధుల బృందం పర్యటించింది. ఈ సొసైటీ సంఘం పనితీరును శామీర్‌పేట సొసైటీ చైర్మన్ డా.రామిడి మధుకర్‌రెడ్డి వారికి వివరించారు. సంఘం లావాదేవీలను, సంఘం అభివృద్ధిని, ఆ ప్రతినిధులకు చైర్మన్ మధుకర్‌రెడ్డి వివరించారు. సంఘం నుంచి రైతులకు అందుతున్న ప్రయోజనాలు రుణాలు, ఎరువులు, విత్తనాలు, ఫార్మ్‌రైస్ వన్ ప్రాజెక్టు, కూరగాయలు గురించి ఆయన ఆ రాష్ట్ర రైతులకు, అధికారులకు వారికి వివరించారు. ఆ తరువాత చైర్మన్ మధుకర్‌రెడ్డిని ఆ రాష్ట్ర ప్రతినిధుల బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటీవ్ అధికారులు గోపీనాథ్, ప్రసాద్, శ్యామ్‌కుమార్‌లు, ఆ సహకార సంఘాల సభ్యులు, సంబంధిత రాష్ట్ర అధికారులు, ఈ సొసైటీ వైస్‌చైర్మన్.ఎం.ఐలయ్యయాదవ్, డైరక్టర్ వంగ భూమిరెడ్డి, సంఘం సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.


సంఘం పనితీరును వివరిస్తున్న ఈ సొసైటీ చైర్మన్



## చనిపోయిన రైతు పేరిట ఐదు యూరియా సంచులు హాంఫట్..

**- ఓటీపీతో బయటపడ్డ ఓ మాజీ ప్రజా ప్రతినిధి బాగోతం..**

**- అధికారుల సహకారం లేకుండా ఇది సాధ్యమా..?**

**- అన్నదాతల ఎరువు పై అక్రమాల దరువు..**

**షాద్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 24, (ప్రభాత వార్త) :** మూడేళ్ల క్రితం చనిపోయిన వ్యక్తి పేరు మీద ఏకంగా 5 యూరియా సంచులు ప్రభుత్వ ఖాతా నుంచి బయటకు వెళ్లిపోయాయి.. మరి ఈ యూరియా సంచులు చనిపోయిన రైతు వచ్చి తీసుకున్నాడా..కాదు.. మరి ఏ సచ్చినోడి పాలైంది .. అన్నదే ప్రశ్న.. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలంలో జరిగిన ఈ అక్రమంలోకి వెళితే..

**ఇలా వెలుగులోకి..**

మూడేళ్ల క్రితం కోవిడ్ సమయంలో కొందుర్గు మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ రైతు మరణించాడు. ఉన్నట్టుండి కొద్ది రోజుల క్రితం ఆ రైతు ఫోన్ లోకి ఒక ఓటిపి వచ్చింది. దాని ప్రకారం ఆ రైతు పేరు మీద ఐదు యూరియా సంచులు ఎవరో వ్యక్తులు తీసుకొని వెళ్లారు. కుటుంబ సభ్యులు ఆన్లైన్ ద్వారా వివరాలు సేకరిస్తే గ్రామానికి చెందిన ఓ మాజీ ప్రజా ప్రతినిధి ఈ సంచులను అమాంతంగా కాజేసినట్లు వెలుగులోకి వచ్చింది. దీనితో కుటుంబ సభ్యులు అవాక్కయ్యారు. అసలు ఏం జరుగుతోంది .

**ఇక్కడ నిబంధనలు ఏమైనట్లు..**

వ్యవసాయ అధికారుల నుంచి ఎరువు తీసుకోవాలంటే అంత తేలికగా లభించే విషయం కాదు. వ్యవసాయ రైతు తన ఆధార్ కార్డు, పాస్ బుక్కులు ఇవ్వడంతోపాటు బయోమెట్రిక్ ద్వారా తన వేలి గుర్తులు నమోదు చేయాలి. ఇందులో ఏ ఒక్కటి లేకపోయినా యూరియా మంజూరు కాదు. వీటిని నమోదు చేసిన తర్వాత వ్యవసాయ అధికారులు ఇచ్చే టోకెన్ ద్వారానే యూరియా సంచులు ఇవ్వబడతాయి. కానీ చనిపోయిన రైతు ఆధార్ కార్డు సంపాదించి, బయోమెట్రిక్ గుర్తులు లేకుండా ఈ వ్యక్తులు యూరియా ఎలా తీసుకున్నారన్నదే ప్రశ్న. స్థానిక అధికారుల సహకారం లేకపోతే ఇది కచ్చితంగా అసాధ్యం. ఆగ్రో రైతు సేవ కేంద్రంలో జరిగిన ఈ అక్రమం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారుతుంది.

**అన్నదాతకు ఇంత అన్యాయమా..**

అన్నదాతలు బాగుపడాలని, వ్యవసాయం ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సాగాలని ప్రభుత్వాలు వారికి సహకారం అందిస్తున్నాయి. ఇందులో భాగంగానే ప్రస్తుత ప్రభుత్వం కూడా యూరియా పంపిణీ నిర్వహిస్తుంది. కానీ చివరికి ఇక్కడ కూడా రైతుల పట్ల అక్రమాలు చోటు చేసుకుంటుండడం దారుణం. ఇప్పుడు ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది కాబట్టి మనకు తెలుస్తుంది. కానీ తెలియకుండా ప్రజాప్రతినిధుల ఒత్తిడి, అధికారుల అక్రమాలతో ఇలాంటివి ఎన్ని జరిగి ఉంటాయి. అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇలా తప్పుడు పత్రాలతో యూరియా బస్తాలను కొల్లగొడుతున్న అక్రమార్కులతో అసలైన రైతులకు యూరియ బస్తాలు అందకుండా పోతున్నాయి. దీనికి తోడు రైతులు యూరియా సెంటర్ల వద్ద బారులు తీయాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారుల సహకారం లేకుండా ఇది ఏమాత్రం సాధ్యం కాదు. దీనిపై తక్షణమే ఉన్నతాధికారులు, స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కవితమ్మ కొత్త పార్టీ వైపు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల చూపు

**- రంగారెడ్డి జిల్లాలో పట్టు కోసం పావులు కదుపుతున్న కవితమ్మ అనుచరులు**

**- ఇప్పటికే పలు నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల సీనియర్ నాయకులు కవితమ్మతో సమావేశం**

**- త్వరలో కవితమ్మ సమీక్షంలో చేరడానికి రంగం సిద్ధం చేసుకుంటున్న కొంతమంది సీనియర్ నాయకులు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :** మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుమార్తె జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత త్వరలో కొత్తగా పార్టీ పెట్టనున్నట్లు జరుగుతుండడంతో రంగారెడ్డి జిల్లాలో పలు నియోజకవర్గాల నుంచి పలువురు సీనియర్ నాయకులు ద్వితీయ శ్రేణి నాయకులు కార్యకర్తలు కల్వకుంట్ల కవిత వెంబడి వెళ్లడానికి శ్రీకారం చుడుతున్నట్లు ఆయా నియోజకవర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే రంగారెడ్డి జిల్లాలోని పలు నియోజకవర్గాల్లోని సీనియర్ నాయకులతో కల్వకుంట్ల కవితతో ప్రత్యేకంగా సమావేశం అవుతున్నట్లు సమాచారం. గత రెండు మాసాలుగా రాష్ట్ర బిఆర్ఎస్ లో సీనియర్ నాయకులు మధ్యన ఏర్పడిన విభేదాలు తదితర కారణాలు వల్ల కల్వకుంట్ల కవితను టిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు స్వయానా తన తండ్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రకటించడం తదనంతరం కవిత టిఆర్ఎస్ లో సీనియర్ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు ఇతర సీనియర్ నాయకులపై బాహటంగానే విమర్శలు ఆరోపణలు చేస్తూ తన కుటుంబంలో పార్టీలో అంతర్గత కుమ్ములాటకు కారకులైన వారిపై ప్రత్యక్ష పోరాటము చేయనున్నట్లు ప్రకటించడం తో రాష్ట్ర రాజకీయాల్లో కవిత నిత్యము హాట్ టాపిక్ గా మారారు. ఇక త్వరలో రాష్ట్రంలో స్వయంగా ఒక రాజకీయ పార్టీగా ఏర్పాటు చేసుకొని రాష్ట్రంలో ఒక కీలక భూమిక పోషించడానికి ప్రజల మధ్యకు వెళ్లడానికి చకచకా ఏర్పాటు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు అందులో భాగంగానే రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాలైన రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్ జిల్లాలపై ప్రత్యేక పోకస్ పెట్టినట్లు సమాచారం హైదరాబాద్‌తో పాటు ఈ మూడు జిల్లాల్లోని కీలక నాయకులతో గత పది రోజులుగా ఆమె ప్రత్యేకంగా సమావేశం అవుతున్నట్లు సమాచారం ఇప్పటికే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో గతంలో బీఆర్ఎస్ లో కీలక పదవుల్లో పనిచేసి తనతో టచ్‌లో ఉన్న మాజీ ప్రజాప్రతినిధులు ఇతర రాజకీయ పార్టీల నాయకుల పై కూడా ఆమె ప్రత్యేక ఫోకస్ పెట్టడంతో పాటు వారిని తాను పెట్టబోయే పార్టీలోకి రావాలంటూ ఆహ్వానాలు పంపడంతో పాటు ప్రత్యేకంగా వారితో సమావేశం అవుతున్నారు. ఇప్పటికే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లోని బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ఇతర వామపక్షాల నాయకులతో కూడా ఆమె చర్చలు జరిపినట్లు ప్రచారం జరుగుతుంది ఇక వచ్చే అక్టోబరు రెండవ తేదీ లేక ఇతర తేదీల్లో ఆమె కొత్తగా ఒక పార్టీని ఏర్పాటు చేయడం ఖాయమనే ప్రచారం కూడా జోరుగా సాగుతుంది. ఇక ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో భారీ ఎత్తున టిఆర్ఎస్. కాంగ్రెస్ పార్టీ లోని సీనియర్ నాయకులను తమ వైపు తిప్పుకోవడానికి కల్వకుంట్ల కవిత చకచకా ఆవులు కలుపుతున్నారు ఇప్పటికే వందలాదిమంది నాయకులు ఆమెకు అందుబాటులోకి వెళ్లి భవిష్యత్తు కార్య చరణకు ఒక రూపకర్పన చేసుకోవడానికి సంసిద్ధమవుతున్నారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో కూడా బలమైన సామాజిక వర్గంలోని నాయకులను తమ వైపు తిప్పుకోవడానికి కవిత చక చక ఏర్పాట్లు చేస్తున్నారు. జాగృతిలో పనిచేస్తున్న కొంతమంది సీనియర్ నాయకులకు ముఖ్య అనుచరులకు నియోజకవర్గాల వారీగా బాధ్యతలు అప్పగించినట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. జిల్లాలో కీలక పదవులు పోషించి నా సీనియర్ నాయకులకు ఈ బాధ్యతలు అప్పగించి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో తనకంటూ ఒక ప్రత్యేక త సాధించుకోవడానికి శ్రీకారం చుట్టింది అందులో భాగంగానే గత 15 రోజులుగా కవిత హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని నియోజకవర్గాల్లో టిఆర్ఎస్ కాంగ్రెస్ ఇతర రాజకీయ పార్టీల్లో కీలక భూమిక పోషిస్తున్న వాళ్ల సామాజిక వర్గాలకు చెందిన నాయకులను చర్చలు జరిపినట్లు తెలిసింది కవిత కొత్త పార్టీ పెట్టిన అనంతరం హైదరాబాదు లేక రంగారెడ్డి జిల్లాలో భారీగా బహిరంగ సభను ఏర్పాటు చేయాలని అంచనా కూడా వచ్చినట్లు కవిత అనుచరులు చెప్పుకుంటున్నారు ఏది ఏమైనప్పటికీ రంగారెడ్డి జిల్లాలో కవిత ఏర్పాటు చేయబోయే కొత్త పార్టీ ప్రభావము టిఆర్ఎస్ కాంగ్రెస్ ఇతర రాజకీయ పార్టీల పట్ల ఎలాంటి ప్రభావము చూపబోతుందని విషయంపై అందరిలో దర్జన భర్జనలతోపాటు ఒక ఉత్కంఠకు మాత్రం తెరలేపిందని చెప్పవచ్చు స్థానికంగా ఆయా నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులకు ఎమ్మెల్యేలకు కవిత మునుముందు చేపట్టబోయే కార్యక్రమాలు ఎలా ఉండబోతున్నాయో అనే ఉత్కంఠ మాత్రం కొనసాగుతుంది.

## జీఎస్టీ తగ్గింపు పేదలకు ఉపశమనం - వ్యాపారాలకు ఊతం


మేడ్చల్ పర్యటనలో ఈటల రాజేందర్ ఎంపీ ప్రజలతో, వ్యాపారులతో ముఖాముఖి

**మేడ్చల్, సెప్టెంబర్ 24. ప్రభాతవార్త :** జీఎస్టీ రేట్ల తగ్గింపు అనేది కేవలం పన్ను సవరణ కాదు, ఇది పేదలకు ఉపశమనం కలిగించే ఒక కీలక నిర్ణయమని, వినియోగదారుల ఆర్థిక భారాన్ని తగ్గించి, వ్యాపారాలను ప్రోత్సహించడంతో పాటు రైతు, కార్మికుడు, మధ్య తరగతి కుటుంబాల వారికి లాభం చేకూరుతుందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. జీఎస్టీ అమలు విదానంపై తెలుసుకోవడానికి బుధవారం స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఎంపీ మేడ్చల్ పట్టణంలో పర్యటించారు. ముందుగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధాన వీధులలో తిరుగుతూ ప్రజలతో పలకరించి, వ్యాపారులతో నేరుగా మాట్లాడారు. ప్రతి దుకాణాన్ని సందర్శిస్తూ, జీఎస్టీ తగ్గింపుతో వస్తువుల ధరల్లో వస్తున్న మార్పులు, ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించారు.

**వ్యాపారులతో ముఖాముఖి - ప్రజల స్పందన**

పర్యటనలో భాగంగా, ఈటల రాజేందర్ దుకాణదారులను కలసి, వారి సమస్యలు తెలుసుకున్నారు. జీఎస్టీ తగ్గింపు తర్వాత అమ్మకాలు ఎలా ఉన్నాయి ప్రజలు ఎలా స్పందిస్తున్నారని అడిగారు. దీనికి స్పందించిన ఒక స్థానిక వ్యాపారి, ఇప్పటికే ధరల్లో కొంత తగ్గుదల కనిపిస్తోందని కస్టమర్లు కూడా సంతోషంగా వస్తువులు కొనుగోలు చేస్తుండటంతో అమ్మకాలు మునుపటితో పోలిస్తే మెరుగుపడ్డాయని తెలిపారు. మరో వ్యాపారి మాట్లాడుతూ, మునుపు అధిక పన్ను కారణంగా కొందరు వస్తువులు కొనడాన్ని వాయిదా వేసేవారని, ఇప్పుడు ధరలు తగ్గడంతో వినియోగం పెరిగిందని అన్నారు. ప్రజలు కూడా ఎంపీతో మాట్లాడి తమ అభిప్రాయాలను పంచుకున్నారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం నిజంగా మాకు మేలు చేసిందని, మేము ఆశించిన దిశగా ఫలితాలు కనిపిస్తున్నాయి అని కొందరు వినియోగదారులు అభిప్రాయపడ్డారు.

**నీటి ఎద్దడి సమస్యపై ఈటల ఆగ్రహం**

ఈ పర్యటనలో, స్థానిక మహిళలు ఎంపీ దృష్టికి మేడ్చల్ పట్టణంలో తాగునీటి సమస్యను తీసుకువచ్చారు. నెల రోజులుగా తాగునీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విన్న ఈటల రాజేందర్ వెంటనే స్పందించారు. ప్రజలకు తాగునీరు అందకపోవడం చాలా బాధాకరమని, ఇది మౌలిక హక్కు అని, నీటిలాంటి ప్రాథమిక సదుపాయం ఇవ్వడంలో నిర్లక్ష్యం చేయడం అసలు ఊహించలేనిదని అన్నారు. మేడ్చల్ ప్రజలతో వివక్ష ఎందుకు చూపుతున్నారని ఆయన ప్రశ్నించారు. తక్షణమే ఉన్నతాధికారులకు ఫోన్ చేసి, ఇది అత్యవసర సమస్య. వెంటనే చర్యలు తీసుకోండి. మేడ్చల్ ప్రజలకు తాగునీరు అందకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవు అని హెచ్చరించారు. ఎంపీ వెంటనే కదిలిన తీరు ప్రజలలో విశ్వాసాన్ని నింపింది. ప్రజలకు దగ్గరైన నాయకత్వ శైలిఈ పర్యటన ఈటల రాజేందర్ నాయకత్వ శైలిని ప్రతిబింబించింది. ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలు నేరుగా వినడం, వాటికి వెంటనే స్పందించడం ఆయన ప్రత్యేకత అని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రజల మధ్యకే వచ్చి, వారి సమస్యలు విని, వెంటనే స్పందించడం నా కర్తవ్యం. మేము ఇక్కడికి వస్తున్నది ఫోటోలు తీయడానికి కాదు. సమస్యలు పరిష్కరించడానికి వస్తున్నాం అని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే మా లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్, మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు పట్లోల్ల విక్రమ్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, మేడ్చల్ మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి మురళీధర్ గుప్త, నాయకులు లక్ష్మారెడ్డి, సీనియర్ పాతూరి సుధాకర్ రెడ్డి, భట్టు నాగేశ్వర్ రావు, మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, ఎల్లంపేట్ బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శులు జకట ప్రేమ్ దాస్, కానుకంటి వంశీ విజయ్ వంజరి, మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి ఉపాధ్యక్షులు మైసరి రాజు వంజరి, సర్వేశ్వర రెడ్డి, పెంజర్ల మల్లేష్ యా దవ్, మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి కార్యదర్శి దోసడి రామచంద్ర రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి నాయకులు కొండం ఆంజ నేయులు ముదిరాజ్, లవంగ శ్రీకాంత్, హేమలత రెడ్డి, పుష్పారెడ్డి, తోట అనిత, సాకరబోయిన వెంకటేష్ ముదిరాజ్, మామిళ్ళ నర్సింగ్ రావు, రాగం అర్జున్, బొజ్జ రాఘవ రెడ్డి, అవి నాష్ చారీ, మహేష్ గౌలికర్, జకట బాబు రాజు, ఈశ్వర్ కురుమ, బాబు గౌడ్, చేర్యు కొమ్ము శ్రీనివాస్ గౌడ్, థాత్రిక లక్ష్మణ్ వంజరి, చీర్ల సత్యనా రాయణ, డీ.సాయి, థాత్రిక నిఖిల్ వంజరి, రతన్ రాథోడ్, కిస్టాపూర్ అర్జున్, ఎల్లంపేట్ మహేష్


జిల్లా రిజిస్ట్రార్‌కు పత్రాన్ని అందజేసిన శామీర్‌పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ నాయకులు

## రిజిస్ట్రార్ కార్యాలయాలను తరలించాలి

**శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి) సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని జడ్పీఆఫీస్‌లోకి, మేడ్చల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని స్థానిక ఎంపిడిఓ ఆఫీస్‌లోకి, శామీర్‌పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని స్థానిక ఎంపిడిఓ ఆఫీస్‌లోకి తరలించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఉత్తర్వులు జారీ చేయటంతో ఆ ఉత్తర్వుల పత్రాన్ని జిల్లా రిజిస్ట్రార్‌ను, శామీర్‌పేట సబ్‌రిజిస్ట్రార్‌ను శామీర్‌పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ నాయకులు కలిసి అందజేశారు. బుధవారం శామీర్‌పేట సబ్‌రిజిస్ట్రార్‌కు, జిల్లా రిజిస్ట్రార్‌ను కలిసి జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వుల పత్రాలను మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఎ.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, పలువురు నాయకులు కలిసి జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వు పత్రాలను వారికి అందజేశారు. వీటికి సంబంధించి జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఈ నెల 23న ఉత్తర్వులను జారీ చేశారు. ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వం కూడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంను ఎంపిడిఓ ఆఫీస్‌కు తరలింపుకై ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంను జడ్పీకార్యాలయ భవనంలోకి, మేడ్చల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఎంపిడిఓ ఆఫీస్‌లకు తరలించటానికి, ప్రైవేట్ భవనంలో ఉన్న శామీర్‌పేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంను స్థానిక ఎంపిడిఓ ఆఫీస్‌లోకి తరలించటానికి ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులలో భాగంగా జిల్లా కలెక్టర్ మనుచౌదరి కూడ జిల్లా రిజిస్ట్రార్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను జడ్పీఆఫీస్‌లోకి, ఎంపిడిఓల ఆఫీస్‌ల్లోకి తరలించటానికి ఉత్తర్వులు జారీ చేయటం జరిగిందని, ఆ ఉత్తర్వు పత్రాలను ఆయా సంబంధిత రిజిస్ట్రార్ అధికారులకు అందజేసినట్లు వారు తెలిపారు. వాటి తరలింపునకు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ ప్రతిపాదనలతో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందుకు వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, శామీర్‌పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ నాయకులు మాజీ వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, మండలాల నాయకులు తుంకి బిక్షపతి, డి.వెంకటేశ, తుంకి రమేశ్, ఊరడి వెంకటేశ, జి.భస్వారెడ్డి, మేడి మల్లేశ్, భరత్, శశాంక్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లపై ఫోకస్..!

**రంగారెడ్డిఅర్బన్,సెప్టెంబర్24,ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ కావడంతో జిల్లా యంత్రాంగం నిమగ్నమై రిజర్వేషన్లు ఖరారు చేశారు. సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు తీర్పు నివ్వగా దానికి అనుగుణంగా ప్రభుత్వం కూడా సన్నద్ధమవుతోంది. రిజర్వేషన్ల ఖరారుపై మార్గదర్శకాలు విడుదల కావడంతో జిల్లా అధికారులు దాని ప్రకారం ముందు కెళ్ళారు. జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్, వార్డు సభ్యులకు సంబంధించిన రిజర్వేషన్ ప్రక్రియను ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలుస్తోంది. రెండు రోజులుగా ఎంపీడీవోలు, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు కలెక్టరేట్లో రిజర్వేషన్లపై కసరత్తు చేశారు. కలెక్టర్ పూర్తిస్థాయిలో వాటిని పరిశీలించి ఖరారు చేసినట్లు తెలిసింది. రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్ల కోటా కేటాయించనుండటంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉత్కంఠ నెలకొంది. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ అమలు చేయనుండటంతో దీనిపైనే జిల్లాలో చర్చ కొనసాగుతోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఎలా ఇస్తారు..?అనే చర్చే ప్రతినోటా వినిపిస్తోంది. ఉన్నతాధికారుల నుంచి రిజర్వేషన్ స్థానాలు కేటాయించాలని ఆదేశాలు రావడంతో కలెక్టర్ లు శాఖల అధికారులతో సమావేశమయ్యారు. సామాజిక, ఆర్థిక, కులగణనలో ఉన్న బీసీ జనాభా వివరాలు, ఎస్సీ, ఎస్టీ జనాభా వివరాలు లెక్కల ఆధారంగా రిజర్వేషన్లు చేపట్టినట్లు తెలిసింది. గత ఎన్నికల్లో ఉన్న రిజర్వేషన్ కేటగిరీలు ఈసారి ఉండవు. మళ్లీ నూతన రిజర్వేషన్లు ఉంటాయని అధికారులు పేర్కొన్నారు. ఆశావహుల్లో రిజర్వేషన్ల ప్రక్రియ జరిగిన నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయం వేడెక్కింది. గతంలో ఉన్న రిజర్వేషన్ ఉండదని తెలుస్తుండటంతో ఆశావహుల్లో దడపుడుతోంది. ఇప్పటికే జెడ్పీటీసీలు, ఎంపీటీసీలతోపాటు, మున్సిపల్ పాలకవర్గం సమయం ముగిసి రెండేళ్లు సమీపిస్తోంది. రిజర్వేషన్లపై అధికారులు కసరత్తు చేస్తుండటంతో వారిలో సందడి మొదలైంది. జిల్లాలో 7,94,653 మంది ఓటర్లు ఉన్నారు. 526 గ్రామాల్లో 4668 వార్డులున్నాయి. 21 జెడ్పీటీసీలు, 230 ఎంపీటీసీ స్థానాలున్నాయి. జిల్లాలో 27 మండలాలు ఉండగా, వీటి పరిధిలో 15 మున్సిపాలిటీలు, మూడు కార్పొరేషన్లు ఉన్నాయి. 21 జెడ్పిటీసీ స్థానాలతో పాటు 230 ఎంపిటిసి స్థానాలు ఖరారయ్యాయి. 2019 ఎన్నికలలో257 ఎంపిటిసి స్థానాలు ఉండగా కొత్తగా మొయినాబాద్, చేవెళలం మున్సిపాలిటీలుగా ఏర్పటు చేశారు.

## ఆమనగల్లు అభివృద్ధికి రూ.57 కోట్లు మంజూరు


ఆమనగల్లులో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**-కల్వకుర్తికి ధీటుగా ఆమనగల్లు అభివృద్ధి సాధిస్తాం**

**-ఆమనగల్లు అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తాం**

**-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**ఆమనగల్లు,సెప్టెంబర్24, ప్రభాతవార్త:** పార్టీలకతీతంగా ఐక్యమత్యంతో కలిసి ఆమనగల్లు మున్సిపాలిటి అభివృద్ధికి పాటుపడుదామని కల్వకుర్తి శాసన సభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రం సాధిస్తున్న అభివృద్ధికి ధీటుగా ఆమనగల్లు మున్సిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి పరిచి ప్రజాకాంక్ష నెరవేరుద్దామని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆమనగల్లు అభివృద్ధి కొరకు 57 కోట్లు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే మొదటి దఫాలో రూ. 32కోట్లతో నీటిట్యాంకులు నిర్మాణాలు చేపట్టామని, రెండవ దఫాలో మంజూరైన రూ. 10 కోట్ల నిధులతో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీల నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. వీటికి సెప్టెంబర్ 25న సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీల నిర్మాణాలకు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లురవితో కలిసి శంఖుస్థాపనలు చేస్తున్నట్లు కసిరెడ్డి నారాయణరెడ్డి వివరించారు. అంతేకాకుండా సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో నగర అభివృద్ధి సంస్థ ఆమనగల్లు మున్సిపాలిటికి అదనంగా మరో రూ. 15కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. వీటిని 9ప్యాకేజిలుగా విభజించి ఒక్కో ప్యాకేజికి మంజూరైన నిధులను కేటాయించి పట్టణ సుందరీకరణ, పలు అభివృద్ధి కొరకు వెచ్చించనున్నట్లు ఆయన వివరించారు. 15కోట్ల నిధులతో త్వరలోనే పట్టణ సుందరీకరణ పనులు చేపట్టనున్నట్లు కసిరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఆమనగల్లు పట్టణంలోని కళ్యాణిగార్డేన్స్‌లో టిపిసిసి సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాటనర్సింహ్మాముదిరాజ్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, గుర్రం కేశవులు, దావ ధనంజయ్య, దోకూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు స్థానిక అధికార పార్టీ నాయకులతో కలిసి బుధవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ ట్రిబుల్‌ఆర్ నిర్మాణ విషయంలో అమాయకరైతులను విపక్షాలు రెచ్చగొట్టే కుట్రలకు తెరలేపి రాజకీయలబ్ధి కోసం పాకులాడుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న ట్రిబుల్‌ఆర్ జాతీయ రహదారి నిర్మాణంలో ఎవ్వరి ఉద్దేశపూర్వక కుట్రలు లేవని, తన సొంత భూములను కూడ కోల్పోతున్నట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. తనపై అర్థరహిత ఆరోపణలు చేస్తూ రైతులను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుపక్షపాతిగానే పనిచేస్తాను కానీ స్వార్థంతో పదవుల ఆశలతో పనిచేయనని ఎమ్మెల్యే వివరించారు. ఆమనగల్లు అభివృద్ధి విషయాన్ని నిరంతరం ఎప్పటికప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోతూనే ఉన్నామని, అందుకు ఆయన ప్రత్యేక చొరవ ప్రదర్శిస్తూనే ఉన్నారని ఉద్ఘాటించారు.

**నేడు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు.....**

ఆమనగల్లు మున్సిపాలిటికి మంజూరైన టియుఐఎఫ్ నిధులు రూ. 10 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు గురువారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లురవితో కలిసి శంఖుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. రూ. 10కోట్లతో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజిల నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. పట్టణాభివృద్ధిలో ప్రజలు పార్టీకతీతంగా ప్రజలు భాగస్వామ్యులు కావాలని కసిరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తెల్లమళ్ళ జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, మార్కెట్ కమిటి డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, ఐఎన్‌టియూసి జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, అప్పం శ్రీను, మెకానిక్‌బాబా, అలీమ్, బిక్యానాయక్, నాజర్, ఫరీద్, విజయ్ తదితరులు ఉన్నారు.

## నందిగామలో దుర్గామాతకు పూజలు



దుర్గామాతకు పూజలు చేసిన నందిగామ గ్రామానికి చెందిన గౌడ్

**నందిగామ, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
నందిగామ మండల కేంద్రంలో శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటుచేసిన దుర్గామాతకు బుధవారం నందిగామ గ్రామానికి చెందిన అగ్గి సూరి గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు. సృష్టి.. స్థితి.. లయ అంశాల ప్రాముఖ్యతే.. నవరాత్రులు. లోకకళ్యాణం కోసం అవతరించిన అమ్మవారు ఒక్కో రోజు ఒక్కో రూపంతో భక్తులకు దర్శనం ఇస్తూ అశేష భక్త జనావళిని విశేషంగా ఆకట్టుకోవడంతో నందిగామలో ఆధ్యాత్మికశోభ సంతరించుకుంది.

## వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

**షాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు మండలంలో బుధవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అమ్మవారి మంటపాలు విద్యుత్ కాంతులతో అలంకరిం చారు. మూడవ రోజు శ్రీ అన్నపూర్ణదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కేశవగూడ గ్రామంలో చిన్నారులు కోలాటాలు వేసి, నృత్యాలు చేశారు. ఆయా గ్రామాల్లో గ్రామస్థులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నప్రసాద వితరణ చేశారు.

## నేడు మేకగూడలో మహాజనసభ

**నందిగామ, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
నందిగామ మండలంలోని మేకగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘంలో ఈనెల 25వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు మహాజనసభ నిర్వహిస్తున్నట్లు ఆసంఘం సిఈవో వినయ్‌కుమార్ బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం చైర్మన్ కంకంటి మంజులారెడ్డి అధ్యక్షతన అన్నదాతల అభివృద్ధి, సంక్షేమంపై నిర్వహించే పాలక మండలి సమావేశానికి పిఏసిఎస్ డైరెక్టర్లు, ఆయా గ్రామాల రైతులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## దుర్గమ్మగుడిలో ప్రత్యేక పూజలు చేసిన సిఐ

**శంకర్‌పల్లి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఎనిమిదవ వార్డు ఫతేపూర్ దుర్గమ్మ ఆలయంలో బుధవారం సిఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సై శ్రీశైలం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారిని దర్శించుకున్నారు.

## శివాలయంలో సినీనటుడు పృథ్వీరాజ్ ప్రత్యేక పూజలు

**శంకర్‌పల్లి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీబ్రహ్మసూత్ర మరకత శివాలయంలో బుధవారం ఎస్సిబిసి మాజీ చైర్మన్, సినీనటుడు పృథ్వీరాజ్ దంపతులు అర్చకులు ప్రమోద్ ఆధ్వర్యంలో స్వామివారికి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయచైర్మన్ గోపాల్‌రెడ్డి పృథ్వీరాజ్ దంపతులను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్య క్రమంలో కమిటీ సభ్యులు, హనుమంతు, గోపాల్ పాల్గొన్నారు.

## శంకర్‌పల్లిలో మల్లికార్జున్ స్వామీజీ

**శంకర్‌పల్లి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
శంకర్‌పల్లి పట్టణానికి బుధవారం కర్ణాటక రాష్ట్రానికి చెందిన మల్లికార్జున్ ముత్య అప్పాజీ స్వామీజీ ఓ ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేశారు. అప్పాజీ వస్తున్న సమాచారం తెలుసుకున్న పట్టణప్రజలు అధికసంఖ్యలో ఆయనను చూడడానికివచ్చి, ఆయనతో ఫోటోలుదిగి, ఆయన ఆశీస్సులు తీసుకు న్నారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికత ఒక వరం..

**-మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు**



పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు

**షాద్‌నగర్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
ఆధ్యాత్మికత ప్రతి మనిషి జీవితానికి ఒక వరమని, దీనిని ఆచరించిన వాళ్ళు శాంతితో, సమైక్యతతో జీవితం కొనసాగిస్తారని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. సందర్భంగా పూజా కార్యక్రమాలకు అన్న దాన కార్యక్రమానికి స్థానిక మీడియా ప్రతినిధులు జర్నలిస్టు కెపి, రాఘవేందర్‌గౌడ్, రంగనాథ్ నర్సింహారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చల్లా వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ చల్లా మమత శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భీష్మ మాధవిరామకృష్ణ, మాజీ సర్పంచ్ నరసింహగౌడ్, ఎర్రోళ్ల సుజాత లక్ష్మయ్య, మాజీ ఎంపిటిసి కందూరి యాదమ్మ అంజయ్యగౌడ్, మాజీ ఉపసర్పంచ్‌లు కాటే మల్లేష్ యాదవ్, వట్టెల మల్లేష్‌యాదవ్, అప్పన్నగారి భాస్కర్‌రెడ్డి, రంగంపల్లి రమేష్‌గౌడ్, రంగంపల్లి నారాయణగౌడ్, గంటెల శంకరయ్య, రంగంపల్లి సురేష్‌గౌడ్, ఎర్రోళ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విధానంలో డెయిరీ నిర్వహణతో లాభాలు

**షాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
శాస్త్రీయ విధానంలో డెయిరీ నిర్వహిస్తే పాడి రైతులు అధిక లాభాలు పొందొచ్చని పివి నర్సింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ మాజీరిజిస్ట్రార్ పశువైద్య విశ్వవిద్యాలయం డాక్టర్ కొండల్రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్‌లో ముదిరాజ్ భవన్లో పివి నర్సింహారావు తెలంగాణ వెటర్నరీవర్సిటీ, సేవాస్ఫూర్తి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శాస్త్రీయపద్ధతిలో డెయిరీసాగు, పాల ఉత్పత్తులవిలువ జోడింపుపై మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మహిళా పాడి రైతులకు శిక్షణ ధృవీకరణప్రతాలు అందజేశారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారిణి స్రవంతి, పాడిరైతులు గౌరీశ్వర్, రాజు, యాదయ్య, మాణిక్యం, రాములు, శ్రీనివాస్, మహేష్, పూర్ణచందర్, రమ్య, స్వరూప. యజ్ఞశ్రీ, పద్మ, రైతులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో బతుకమ్మ సంబరాలు

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ పండుగ నిదర్శనంగా నిలుస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. ఘట్ కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లోని అల్ఫోర్స్ ఐఐటి నీట్ అకాడమీ మైదా నంలో బుధవారం నిర్వహించిన బతుకమ్మసంబరాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంతకుముందు నవదుర్గ విగ్రహానికి పూజ, శమీపూజా కార్యక్రమాన్ని నిర్వహించి బతుకమ్మకు పూజచేసి వేడుక లను అట్టహాసంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రదర్శించిన పలు నృత్యాలు, కోలాటాలు, పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చడమేకాకుండా ప్రాధాన్యతను బతుక మ్మల ద్వారా కొలిచే దుర్గాదేవికి విన్నవించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైఎస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పక్షం రోజులకు చేరిన రైతు నిరాహారదీక్షలు

**-ఋణమాఫీ చేయాలని చైర్మన్‌కు వినతి**




నిరాహారదీక్ష చేస్తున్న రైతులు, నాయకులు

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
రైతులకు ఋణమాఫీ చేయాలని కోరుతూ రైతు ఋణమాఫీ సాధన సమితి, అఖిలపక్ష నాయకులు బుధవారం సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. సొసైటీలో ఋణాలు పొందిన 1,189 మంది రైతులకు ఋణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఘట్‌కేసర్ తహసీల్దార్ కార్యాలయం మందు ఆర్ఆర్ఎస్ఎస్ కన్వీనర్ కంట్లం గౌరీశంకర్ ఆధ్వర్యంలో రైతులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు బుధవారంతో 15వరోజుకు చేరాయి. దీక్షలో బొక్క క్రిష్టారెడ్డి, సామల బాల్‌రెడ్డి, గడీల సంజీవరెడ్డి, వేముల మహేశ్వర్‌గౌడ్, బొక్క రవీందర్‌రెడ్డిలు కూర్చున్నారు. మాజీ ఎంపిపిలు బండారి శ్రీనివాస్ గౌడ్, ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈనెల 26న జరిగే సొసైటీ సభలో ఋణమాఫీపై చర్చించి ప్రభుత్వానికి తిరిగి నివేదిక పంపాలని డిమాండ్ చేశారు. అనంతరం అఖిలపక్ష నాయకులు, రైతులు సమావేశం నిర్వహించుకొని భవిష్యత్ కార్యాలచరణపై చర్చించారు. జెఎసి కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, సొసైటీ డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, జిల్లాల పోచిరెడ్డి, గడ్డిఅన్నారం మాజీ డైరక్టర్ పన్నాల కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పి.స్టీవెన్, పెద్దొల్ల రమేశ, మాజీ ఎంపిటిసి కొమ్మిడి శోభారాణి, మాజీ ఉపసర్పంచ్‌లు కొమ్మిడి దామోదర్‌రెడ్డి, బొక్క సురేందర్‌రెడ్డి, ఎలసాని అయిలయ్యయాదవ్, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, మాజీ వార్డుసభ్యులు బొడిగె శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కంట్లం శివకుమార్, చుక్కల రవిశంకర్, బచ్చు నగేశ్, విశ్వనాథం, బొక్క సాయినాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి ఉద్యోగులకు అవార్డుల ప్రదానం

**జహీరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
ప్రజారవాణాలో ఆర్టీసి ఉద్యోగుల సేవలు ఎనలేనివని పట్టణ సిఐ శివ లింగం అన్నారు. బుధవారం తెలంగాణరాష్ట్ర రోడ్డురవాణాసంస్థ ఆధ్వ ర్యంలో పట్టణంలోని ఆర్టీసిడిపోలో ఉద్యోగులకు అవార్డుల పంపిణీ కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమానికి పట్టణ సిఐ శివలింగం ముఖ్య అతిథిగా హాజరై జహీరాబాద్ ఆర్టీసిడిపో మేనేజర్ టి.స్వామితో కలిసి ఉద్యోగులకు ప్రశాంసాపత్రాలను అందచేశారు. ఈసందర్భంగా సిఐ శివ లింగం మాట్లాడుతూ ప్రయాణికులు ఆర్టీసిబస్సుల్లోనే ప్రయాణించాల న్నారు. డ్రైవర్లు మద్యం తాగి డ్రైవింగ్ చేయకూడదన్నారు. డిపో మేనేజర్ టి.స్వామి మాట్లాడుతూ ఉద్యోగుల ప్రతిభను వెలికి తీసేందుకే అవార్డులను అందచేశామన్నారు. ఉత్తమ కండెక్టర్‌గాఎం.శివకుమార్, బిబి, అశ్వక్, డ్రైవర్ విభాగంలో బి.మల్లేష్, ఎండి.ఫయాజ్, ఎన్ఆర్‌పిరెడ్డి, మెకానిక్ విభాగంలో శ్రవణ్‌కుమార్, ఐఎస్‌రెడ్డిలు నిలిచి సిఐ, మేనేజర్‌ల చేతులమీదుగా సన్మానం అందుకుని ప్రశంసాపత్రాలు, నగదును అందుకున్నారు.

## బిఆర్ఎస్ నాయకులవే కక్షపూరిత రాజకీయాలు

**-నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి**

**పెద్దశంకరంపేట, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ నాయకులే కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతూ వారి ప్రభుత్వ హయాంలో ఏకపక్షంగా వ్యవహరించారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. బుధవారం ఆయన పెద్దశంకరంపేట విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి చెక్కుల మంజూరును తాను ఒక్కటి కూడా ఆపిందిలేదనే విషయం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. గతప్రభుత్వ హయాంలోనే మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కళ్యాణలక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందకుండా అడ్డుకు న్నారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వాటిని లబ్దిదారులకు ఇప్పించేలా చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి పేర్కొన్నారు. కల్యాణలక్ష్మి చెక్కుల మంజూరులో ఎలాంటి పక్షపాతం లేకుండా కాంగ్రెస్ హయాంలోనే అందరికీ అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, వాస్తవాలు తెలుసు కొని మాట్లాడాలని ఆయన హితవుపలికారు. ఈవిషయాలన్నీ ప్రజలు గమని స్తున్నారని, వారే సరైన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.

## వ్యవసాయ పరికరాలకు దరఖాస్తులు

**-నర్సాపూర్ ఎడిఎ సంధ్యారాణి**

**నర్సాపూర్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
రైతులు రాయితీపై వ్యవసాయపరికరాలను పొందటానికి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని, ఈమేరకు రైతులందరూ దరఖాస్తులు చేసుకోవాలని నర్సాపూర్ వ్యవసాయశాఖ ఎడిఎ సంధ్యారాణి అన్నారు. బుధవారం ఆమె మండల వ్యవసాయ అధికారి దీపికతో కలిసి విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయశాఖ 2025-25 ఆర్థిక సంవత్సరానికిగాను రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలను అందించేందుకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభించిందన్నారు. ఈమేరకు నర్సాపూర్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని నర్సాపూర్, శివంపేట్, మనోహరాబాద్, తూప్రాన్ మండలాల రైతులు అవసరమున్న వ్యవసాయ పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకోవడానికి భూమిపట్టా పాస్ పుస్తకాలు కలిగిన ఎస్సీ, ఎస్టీ, జనరల్ రైతులు అర్హులన్నారు. రైతులు దరఖాస్తు చేసుకునేం దుకు ఈనెల 29వరకు ఆఖరు తేదిగా నిర్ణయించామని తెలిపారు. ఆసక్తిగల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎడిఎ సంధ్యారాణి తెలిపారు. పూర్తి వివరాలకు మండల వ్యవసాయ అధికారులనుగాని వ్యవసాయ విస్తరణ అధికారులనుగాని సంప్రతించాలని సూచించారు.

## అంగన్‌వాడీల అరెస్ట్ దారుణం

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు**

**నర్సాపూర్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 25న చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు అంగన్ వాడీ మహిళలను అరెస్టుచేయడం దారుణమని సిఐటియు జిల్లా ఉపాధ్య క్షులు కడారి నాగరాజు అన్నారు. చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ యూనియన్ ముట్టడికి పిలుపుని వ్వడం జరిగింది. ఈ సందర్బంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మాట్లాడుతూ ప్రీప్రైమరీ పిఎంశ్రీ విద్యను అంగన్‌వాడీ కేంద్రా ల్లో నిర్వహించాలని, ఆబాధ్యత అంగన్‌వాడీ ఉద్యోగులకు ఇవ్వాలని, ఎఫ్ఆర్‌సి రద్దు చేయాలని, వేతనాలు పెంచాలని, రిటైర్మెంట్ అయిన వారి సమస్యలు, పెండింగ్ ఏరియర్స్ తదితర సమస్యలు పరిష్కరించా లని కోరుతూ ఈనెల 25న చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి వెళ్ళనీయకుండా బుధవారం పోలీసులు అంగన్‌వాడీ మహిళలను అక్రమంగా ముందస్తుగా అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అంగన్‌వాడీ టీచర్ల ను మహిళలని కూడా చూడకుండా అరెస్ట్ చేయడమా అని అన్నారు. ఇంతమందిని అరెస్టులు చేసినా చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి కచ్చితంగా అంగన్‌వాడీలు పెద్ద ఎత్తున తరలి వెళ్లి విజయవంతం చేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే నరసాపూర్ తూప్రాన్ చిలిపిచేడు మండలాల్లో అంగన్‌వాడీలను పోలీసులు అరెస్టు చేశారని కడారి నాగరాజు పేర్కొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని పంచాయతీరాజ్ కమిషనర్‌కు వినతి

**రామచంద్రాపురం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
గ్రీన్ చానల్ ద్వారా ప్రతిమాసం ఒకటో తారీఖున వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఎఐటియుసి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం పంచాయతీరాజ్ కమిషనర్ సృజనకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర కోశాధికారి ఆంజనేయులు, డిప్యూటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రామచంద్రయ్య, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వడ్డే అంజయ్య, పద్మ, మంగి లాల్, రాజగోపాల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సింగూరు ప్రాజెక్టు వద్ద స్వచ్ఛభారత్

**పుల్‌కల్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
సింగూరు ప్రాజెక్టును గోదావరి నది యాజమాన్య సంస్థ (జిఆర్ఎంబి) చైర్మన్ బిపి పాండ్య బుధవారం సందర్శించి స్వచ్ఛభారత్ కార్యాక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంచేశారు. ఈసందర్భంగా ప్రాజెక్టు వవర్ బోర్డు సభ్యులు ఆర్ఎం రంగరాజన్‌తో కలిసి ఇంజనీర్లతో చర్చించి రాష్ట్ర డ్యాం సేఫ్టీ అథారిటీ ఇచ్చిన నివేదక ఆధారంగా ప్రాజెక్టు గేట్లు, ఆనకట్టను జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలించారు. ఎగువ ప్రాంతాలైన కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహానికి ప్రాజెక్టు 7గేట్లు ఎత్తడంతో వరదజలాలు దిగువకు విడుదలవుతున్న నీటి ఉధృతిని వీక్షించారు. ప్రాజెక్టులోకి వస్తున్న నీటి వివరాలను, విడుదల చేస్తున్న నీటి వివరాలను, ప్రాజెక్టు ప్రస్తుత నీటి మట్టం తదితర వివరాలను ఈఈ భీమ్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టుకు ఎడమవైపున అంతర్భాగంలో ఆనకట్ట రివిట్మెంట్ కుంగినప్రాంతాన్ని పరిశీ లించారు. ఆనకట్టకు ప్రమాదం పొంచి ఉండటంతో స్థానిక ఇంజనీర్లు ముందస్తు జాగ్రతగా కందర చిప్స్, ఇసుకబస్తాలను పేర్చడంతో పాటు తది తర భద్రతాచర్యలు తీసుకోవడం పట్ల ఇంజనీర్లను అభినందించారు. ప్రాజెక్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈసందర్భంగా ఇంజనీర్లు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఎస్ఈ పోచమల్లు, ఈఈ భీమ్ డిఈఈ నాగరాజు, ఎఈఈలు మహిపాల్‌రెడ్డి, శాలిని, స్టాలిన్, సిబ్బంది మన్నె నారాయణ, రమేష్ పాల్గొన్నారు.

## సింగూరు నుంచి 70వేల క్యూసెక్కుల విడుదల

**చౌటకూరు, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
సింగూరు ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ఉధృతిని దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టునుంచి 70వేలక్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నం దున దిగువప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్‌నఅనుదీప్ సూచించారు. ప్రాజెక్టు దిగువగ్రామాలైన శివంపేట, వెండికోల్, లింగంపల్లి, కొర్పోల్, సరాఫ్‌పల్లి, చౌటకూరు గ్రామప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవ సరం ఉందన్నారు. ఎవ్వరూ నదిలోకి వెళ్లకూడదని సూచించారు.

## వరదకు కొట్టుకువచ్చిన చెట్లను తొలగించాలి: సిపిఎం

**వెల్దుర్తి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
ఇటీవల భారీ వర్షాలు కురవడంతో మండలంలోని ఉప్పు లింగాపూర్ వద్దగల బ్రిడ్జిపై నుండి వరదనీరు పోవడంతో బ్రిడ్జి కిందిభాగంలో భారీగా చెట్లకొమ్మలు, చెట్లు అందులో ఇరుక్కుపోయి ఉండడంతో ప్రమాదం పొంచి ఉంటుందని సిపిఎం నాయకులు గౌరీ అన్నారు. బుధవారం అడిగారు బ్రిడ్జివద్ద ప్రయాణికులకు చెత్తాచెదారాలతో ఇబ్బందికరంగా మారిందని అలాగే బ్రిడ్జి పైనున్న చెట్లను తొలగించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరారు.

## కడ్పల్ అడవిలో చిరుత సంచారం

**-జాగ్రత్తగా ఉండాలని సిఐ, ఎస్ఐల సూచన**

**సిర్గాపూర్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని కడ్పల్ అడవిలో చిరుతపులి సంచరిస్తున్నట్లు తెలు స్తోందని, అందుకు ప్రజలు జాగ్రతలు పాటిస్తూ సంచరించాలని సిఐ వెంకట్‌రెడ్డి, ఎస్ఐ మహేష్‌లు మండల ప్రజలకు సూచించారు. కడ్పల్ అడవిచుట్టూ ఆయాగ్రామాల ప్రజలు రాత్రిళ్లు జాగ్రతలుపాటిస్తూ ఉండాలని, ఒంటరిగా వెళ్లకుండా ఉండాలన్నారు. రైతులు తమ పశువులను, మేకలను, గొర్రె లను వ్యవసాయ పొలాల వద్ద ఉంచవద్దని సిఐ వెంకట్‌రెడ్డి, ఎస్ఐ మహేష్‌లు సూచించారు.

## చిరుతదాడిలో లేగదూడ మృతి

**సిర్గాపూర్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
చిరుతపులి దాడిలో లేగదూడ మృత్యువాత పడిన సంఘటన మండల పరిధిలోని కడ్పల్‌గ్రామ అటవీప్రాంతంలో చోటు చేసుకుంది. గ్రామస్థులు, ఫారెస్ట్ బీట్ అధికారి రాములు కథనం ప్రకారం.. కడ్పల్ గ్రామానికి చెందిన మాలజంగం శామప్ప నిత్యంలాగే మంగళవారం రాత్రి తనకు చెందిన వ్యవసాయ పొలం వద్ద ఆవులు, లేగదూడను కట్టేసి ఇంటికి చేరుకున్నాడన్నారు. మంగళవారం అర్ధరాత్రి చిరుతపులి లేగదూడను చంపి తినేసిందన్నారు. పంచనామా నిర్వహించి లేగదూడ కళేబారాన్ని దహనంచేసినట్లు వివరించారు.

## పోచమ్మతల్లిని దర్శించుకున్న కార్పొరేటర్

**రామచంద్రాపురం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజి కాలనీలో పోచమ్మతల్లి దేవాలయంలో కొనసాగుతున్న శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో బుధవారం కార్పొరేటర్ వెన్నవరం సింధూఆదర్శ్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేకపూజా కార్య క్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నాగమణి, లతాశ్రీ, లక్ష్మి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయప్రాంగణంలో బతుకమ్మ సంబురాలు




బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కమిషనర్ జ్యోతి, జిల్లా ఆర్టీఏ మెంబర్ జైపాల్‌రెడ్డి తదితరులు

**శామీర్‌పేట, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
తూంకుంట మున్సిపల్ కార్యాలయం ప్రాంగణం లో బతుకమ్మ సంబరాలను మహిళా ఉద్యోగులు, పలువురు మహిళలు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ కార్యాలయం వద్ద బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దీనిలో మున్సిపల్ కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డిలు పాల్గొని బతు కమ్మ ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొన్న వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మెప్మా ఆర్‌పిలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, తెలంగాణ కళాజాత బృందం వారు పలువురు మహిళా ఉద్యోగులు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**షాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ అన్నారు. బుధవారం మండలపరిధిలోని చందన్ వెల్లి ప్రభుత్వ ఆసుపత్రికి స్టేషనరీ, ప్రింటింగ్ క్యాట్రేజ్ను సొంతంగా అందజేశాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రిల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ ప్రణీత్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సేవల్లో సుక్యానాయక్..

**-పారిశుధ్య సిబ్బందికి చీరలు అందజేత**

**నందిగామ, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
ప్రార్థించే పెదవుల కన్నా.. సహాయం చేసే చేతులే మిన్న అనే నానుడి ని నిజంచేశారు. స్పందించే దానగుణం ఎల్లప్పుడు పరిమళిస్తుందని రుజువుచేశారు నందిగామ మండలం మేకగూడ మాజీ వార్డు సభ్యుడు సుక్యానాయక్. దసరాపర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మేక గూడ గ్రామపంచాయతీలో విధులునిర్వహిస్తున్న 15మంది మహిళా పారిశుధ్య సిబ్బందికి సొంతఖర్చులతో చీరలు అందజేశారు. తమ సేవ లను గుర్తించి మానవతాదృక్పథంతో చీరలు అందజేసిన సుక్యానాయక్‌కు పారిశుధ్య కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## హన్మాపూర్‌ను దత్తత తీసుకున్న శంకర కంటి ఆసుపత్రి

**-నిరంతరం ప్రజాసేవ కోసం పాటుపడుతా**

**-ఎ-బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సిములు**

**పెద్దేముల్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
నిరంతరం ప్రజాసేవ కోసం పాటుపడుతానని కాంగ్రెస్‌పార్టీ ఎ-బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సిములు అన్నారు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా నిరంతరం సేవాకార్యక్రమాలు కొనసాగిస్తున్న ఎల్ఎన్ఆర్ యువసేన వ్యవస్థాపకులు లొంక నర్సిములు సేవలకు గుర్తింపుగా పెద్దేముల్ మండలంలోని హన్మాపూర్ గ్రామాన్ని హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రి యాజమాన్యం దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా లొంక నర్సిములు మాట్లాడుతూ ఇక మీదట గ్రామంలో ఎటువంటి కంటి సంబంధిత సమస్యలున్నా ఉచితంగా ఆపరేషన్ చేయనున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయని అన్నారు. బుధవారం గ్రామంలో ఏర్పాటు చేసిన శిబిరంలో 150మందికి కంటిపరీక్షలు నిర్వహించి 30మందిని ఆపరే షన్ కోసం హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు హేమావతి, హర్షిణి, సిబ్బంది విజయ ఓజేస్వి, హరిప్రీత్‌సోనమ్, కాంగ్రెస్‌నాయకులు లొంక రాములు, లొంక వెంకటేష్, సీనియర్ పాత్రికేయులు రాంచందర్, గ్రామ పంచా యతీ కార్యదర్శి నర్సిములు, సంగమేశ్వర్, విజయ్‌కాంత్, డీలర్ శ్రీను, శేఖర్, వెంకట్, ఎల్ఎన్ఆర్ యువసేన సభ్యులు విజయ్‌కాంత్, సచిన్, బంటి, బలరాం, అజయ్, నరేష్, రాము, ప్రవీన్, రమేష్ పాల్గొన్నారు.

## జిల్లా సర్వేయర్ అధికారిగా బి.శ్రీనివాసులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా సర్వేయర్ అధికారిగా (డిఎస్ఓ-ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వేయర్) బి.శ్రీనివాసులు నియమితులై బాధ్యతలు స్వీకరించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎస్ఓ కార్యాలయంలో ఆయన బాధ్యతలుచేపట్టారు. రెండేళ్ల తరువాత జిల్లాకు రెగ్యులర్ డిఎస్ఓగా నియమితులై బాధ్యతలు చేపట్టారు. మేడ్చల్ జిల్లా డిఎస్ఓ-ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వేయర్ జిల్లా ఎడి సర్వేయర్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఆయన పెద్దపల్లి జిల్లా నుంచి బదిలీపై మేడ్చల్ -మల్కాజ్‌గిరి జిల్లాకు వచ్చి కలెక్టరేట్‌లోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

## టిజివోస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల గోడపత్రిక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
టిజిఓఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆవిష్కరించారు. రంగారెడ్డి జిల్లా టిజిఓఎస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కె.రామారావు, కార్యదర్శి శ్రీనేష్‌కుమార్ తోపాటు కార్యవర్గకమిటీ సభ్యులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి కొంగరకలాన్ నందు ఈనెల 27వ తేదీన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని టిజివో భవన్ వద్ద జరిగే బతుకమ్మ సంబరాల గోడపత్రికను రంగారెడ్డి కలెక్టర్ ఆవిష్కరించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ), డిఆర్ఓ, మిగతా జిల్లా అధికారులను కూడా కలిసి ఈ నెల 27వ తేదీన జరిగే బతుకమ్మ సంబరాలకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్య క్రమంలో శాంతిశ్రీ, మహేశ్వరి, పద్మావతి, అలివేలు, సైదమ్మ, వెంక టేష్, లక్ష్మణస్వామి, రాకేష్‌కుమార్, మహిళలు పాల్గొన్నారు.

## గీతామందిర్‌లో దుర్గాపూజ..అన్నప్రసాదం

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లోని గీతామందిర్ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాలలోభాగంగా అమ్మవారిమండపం ఆవరణ లో సునీతప్రసాద్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్ విచ్చేసి అన్నప్రసాదా న్ని వండించి పంపిణీని ప్రారంభించారు. భక్తులు అమ్మవారిని దర్శించు కొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈసందర్భంగా అన్నదాతను ఆలయ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, సార మురళీగౌడ్, భవాని దీక్షాపరులు సురేశ్, విజయ్, నరేశ, రాంబాబు, రమేశ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి, ఆచారాలను కొత్తతరానికి అందించాలి

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
బతుకమ్మ పండుగ ఆచార, సంప్రదాయాలను కొత్తతరం విద్యార్థులలో నాటడానికి ఊరూరా బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నట్లు సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీలసింగ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సినగర్‌లో బుధవారం సెయింట్‌పాల్స్ ఉన్నతపాఠశాల ఆధ్వర్యంలో జరిగిన ఊరూరా బతుకమ్మ సంబరాల్లో భాగంగా మహిళలకు బతుకమ్మ పండుగపై పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన మహిళలకు వెండినాణెం, చీరలను బహుమతు లుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బి-1 కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వివాహానికి ఆర్థిక సహాయం

**రామచంద్రాపురం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
నిరుపేద వివాహానికి సురక్ష సేవాసంఘం ఆధ్వర్యంలో ముత్తూట్ ఫైనాన్స్ సౌజన్యంతో కార్పొరేటర్ వెన్నవరం సింధూఆదర్శ్‌రెడ్డి 15వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. పటాన్‌చెరు నియోజకవర్గం చిట్కుల్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మల్లమ్మ కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం చేయాలని సురక్ష సేవాసంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపి శంకర్‌యాదవ్‌ను సంప్రతించగా ముత్తూట్ సిఎస్ఆర్ మేనేజర్ లక్ష్మీనారాయణ సమన్వయంతో ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ సహకారంతో 15వేల రూపాయలచెక్కును మంజూరు చేయగా కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి చెక్కును నిరుపేద మల్లమ్మకు బుధవారం అందచేశారు. కార్యక్రమంలో ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచ్ మేనేజర్ లక్ష్మీకాంత్, ఎగ్జిక్యూటివ్ దిలీప్, సంగారెడ్డి జిల్లా సురక్ష సేవా సంఘం ఇంచార్జి హారతి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆపత్కాలంలో ఆపన్నహస్తం సిఎంఆర్ఎఫ్

**-19మందికి రూ.10లక్షల53వేల5వందల చెక్కులు**

**జహీరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**
ఆపత్కాలంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులు ఆపన్నహస్తంగా పనిచేస్తాయని తెలంగాణ సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో గిరిధర్‌రెడ్డి నివాసగృహంలో నియోజకవర్గానికి చెందిన 19మందికి రూ.10లక్షల53వేల5వందల చెక్కులను అందచే శారు. కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ రామలింగారెడ్డి, సిడిసి చైర్మన్ ముబీన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి వి.రాములు, డిసిసి ఉపాధ్యక్షులు ముల్తాని, మైనార్టీసెల్ అసెం బ్లీ అధ్యక్షులు జమిలాలోద్దిన్, నాయకులు భీమయ్య, నర్సింహారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, కిరణ్‌గౌడ్, జగదీశ్వర్‌రెడ్డి, మల్లికార్జున్, నర్సింహులు, ఇమామ్‌పటేల్, హన్మంత్‌రెడ్డి, బర్కత్ పాల్గొన్నారు.

